# 5

# ఒక బైబిలు బూమ్‌రంగ్

## (మత్తయి 5:7)

అనేక మంది బూమ్‌రంగ్[1] గురించి వినేయుంటారు. అశ్చర్యమైన వంపు తిరిగినట్లుండే ఈ చెక్కముక్క ఆస్ట్రేలియా ఆదిమ వాసుల[2] చేత కనిపెట్టబడింది. దీనిని గాలిలో విసిరినప్పుడు తిరిగి విసిరిన వ్యక్తి యొద్దకే మళ్లీ వస్తుంది.[3]

దాన్ని సరిగ్గా విసిరినప్పుడు అది తిరిగి విసిరిన వ్యక్తి దగ్గరకు వస్తుంది. మేము ఆస్ట్రేలియాలో వుంటునప్పుడు నేను అనేక బూమ్‌రంగ్‌లను కొని వాటిని విసిరేవాడిని. అవి తిరిగి నా వైపుగానే వచ్చేవి గాని, ఖచ్చితముగా నా వద్దకువచ్చేవి కావు. కొన్ని సార్లు తప్పుగా విసిరిన బూమ్‌రంగ్‌లను చెట్లు ఎక్కి తెచ్చుకొనేవాడిని.

బైబిలులో అనేక "ఆత్మీయ బూమ్‌రంగ్‌లు" ఉన్నాయి. నేను తప్పిదముగా విసిరిన బూమ్‌రంగ్‌ల వలె కాక, ఇవి విసిరిన వ్యక్తి యొద్దకే తిరిగి వస్తుంటాయి. కొన్నింటిని చూద్దాము:

> ... మనుష్యుడు ఏమి విత్తునో [ఇక్కడ బూమ్‌రంగ్‌ను విసిరివేస్తున్నాం]. ఆ పంటే కోయును. [ఇది తిరిగి మన యొద్దకే వస్తుంది] (గలతీయులకు 6:7).

> నీ ఆహారమును నీళ్లమీద వేయుము [విసిరడం]. చాలా దినములైన తరువాత అది నీకు కనబడును [తిరిగి రావడం] (ప్రసంగి 11:1).

> మీరు తీర్చు తీర్పు చొప్పుననే [విసరడం] మీకు తీర్పు తీర్చబడును (రావడం); మీరు కొలుచు కొలత చొప్పుననే [విసరడం], మీకును కొలవబడును [తిరిగి రావడం] (మత్తయి 7:2).[4]

> "ఇయ్యుడి [విసరడం] అప్పుడు మీకియ్యబడును [తిరిగి రావడం]. అణిచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో [విసరడం] ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని (తిరిగివచ్చును) చెప్పెను (లూకా 6:38).

మనం ధన్యతలను ధ్యానిస్తున్నాము. వీటితో మనమొక బైబిలు బూమ్‌రంగ్‌ను చూస్తున్నాం. "కనికరము గలవారు ధన్యులు. వారు కనికరము పొందుదురు" (మత్తయి 5:7). కనికరము లేని ఈ లోకములో కనికరముగల మనుష్యులు అవసరత ఎంతైనా ఉంది. ఈ ధన్యతలో నొక్కి చెప్పడంలో మార్పువుందని అనేక వ్యాఖ్యన కర్తలు నమ్ముతున్నారు. D. Martyn Lloyd-Jones ఈలాగు వ్రాస్తున్నారు,

> ... మొదటి మూడు ధన్యతలు – మన అవసరములను గూర్చిన పరిజ్ఞానం, – ఆత్మ విషయంలో దీనత్వం, మన పాపపుస్థితిని బట్టి దుఃఖించుట, స్వయంను గూర్చి సరిగా గ్రహించుటవలన కలుగు సాత్వీకము ... అనువాటి తరువాత అవసరత యొక్క తృప్తిని గురించిన ప్రతిపాదన కనిపిస్తుంది ... "నీతికొరకు ఆకలి దప్పులు గలవారు, ధన్యులు.

వారు తృప్తిపరచబడుదురు." ... తరువాతదిగా ఆ తృప్తి యొక్క ఫలితాన్ని మనం చూస్తున్నాము ... మనం "కనికరము గలవారముగా హృదయ శుద్ధిగలవారముగా, సమాధాన పరచువారముగా యుంటాము."[5]

## "కనికరముగలవారు ధన్యులు ..."

### కనికరము యొక్క అర్థము

నా దగ్గరున్న ఒక నిఘంటువు "కనికరము" అన్న పదమును "ఒకరి ఆధిపత్యములోనున్న వారితో దయగా వ్యవహరించడం ... దయ, క్షమా గుణమును కలిగియుండడం" అన్న అర్థమును యిస్తుంది.[6] "కనికరము" అను పదము యొక్క గ్రీకు *eleos* అను పదమునకు "దుఃఖించువారు లేదా బాధింపబడువారి యెడల వారిని విడిపించుటకు చూపెడి దయ లేక మంచి మనస్సు"[7] అను అర్థము ఉంది. కనికరము ప్రతికూల అర్థములోను వ్యక్తపరచవచ్చు. మన యెడల అవమానకరంగా ప్రవర్తించిన వారి విషయంలో ప్రతీకారం తీర్చుకొను శక్తి కలిగియున్ననూ దీని ప్రకారం మనమతడ్ని తిరిగి అవమానపరచడం గాక అతన్ని క్షమించి అతడ్ని యెడల దయచూపించడం అని అర్థము. దీని అర్థాన్ని సానుకూల కోణములో చూస్తే కనికరముకు అనేక ప్రధాన అర్థాలున్నాయి. అవసరతలోనున్న వారిని చూసి కదిలింపబడి ప్రతిస్పందించే గుణము ఇది. అవసరతలోనున్న వారికి సహాయం చేయుటకు ఇది *హృదయం* మరియు చేతులు కలిసియుంటాయని ఒకరు అన్నారు. ఒక వ్యక్తి *హృదయం* కదిలింపబడకపోతే సహాయం కొరకు ఆ వ్యక్తి *చేతులు* చాపక పోతే, అది కనికరమనిపించుకోదు.

కనికరము యొక్క విభిన్న కోణాలు మంచి సమరయుని ఉపమానంలో వివరించబడ్డాయి (లూకా 10). ఒక వ్యక్తి మరణమగునట్లు కొట్టబడి దారి ప్రక్కన పడవేయబడ్డాడు (30 వచనం) అనేక మంది చూచుకొంటు వెళ్లి పోతున్నారు (31, 32 వచనాలు). ఆ పరిస్థితిలో అతన్ని చూసి దాదాపుగా దారి గుండా ఒక సమరయుడు వెళ్తూ ఉన్నాడు. అతడు ఆ వ్యాక్తిని చూసి "జాలి పడ్డాడు" (33 వచనం) అతడికి తానేమి చేయగలడో అదే చేశాడు. ఆ వ్యక్తి గాయాలను కడిగి వాటిని కట్టాడు. అతడ్ని పూటకూళ్ళ వాని ఇంటికి తీసుకెళ్ళి అతన్ని పరామర్శించాడు. (34, 35 వచనాలు). ఇందును బట్టి ఆ సమరయుడు ఆ వ్యక్తి యెడల "*జాలి పడినవాడుగా*" కీర్తించబడ్డాడు (37 వచనం; నొక్కి చెప్పింది నాది).

ఇంకా మరిన్ని ఉదాహరణలను కూడ ఇవ్వవచ్చు[8] గాని మనం దేవుని వైపే చూడాలి అనే దానిలో యిది బహు చక్కగా ఉదహరించబడింది. బహు చక్కగా వివరించుటకు సాతానుడు అబద్ధమునకు జనకుడై యుండగా (యోహాను 8:44), మన దేవుడు "కృప చూపు తండ్రియై యున్నాడు" (2 కొరింథీయులకు 1:3).[9] మన ప్రభువు "ఎంతో జాలియు కనికరము గలవాడు" కాబట్టి మనమెంత కృతజ్ఞులమై యుండాలి (యాకోబు 5:11), అలాగే ఆయన "కరుణాసంపన్నుడు" (ఎఫెసీయులకు 2:4)! ఒక వేళ దేవునిలో కేవలం న్యాయమే ఉండి ఉంటే, "అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమీయులకు 3:23). కాబట్టి మానవులకు ఎటువంటి నిరీక్షణ లేకపోయేది. కాని, ఆయన ప్రేమ కలిగిన దేవుడు. "మనము నిర్మింపబడినరీతి ఆయనకు తెలిసేయున్నది. మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసుకొనుచున్నాడు" (కీర్తనలు

103:14). ప్రేమించే దేవునిగా, ఆయన మనయెడల కృపను కనికరమును చూపిస్తున్నాడు: మన పాపముల నిమిత్తం మరణించడానికై ఆయన తన కుమారుని పంపించాడు.

> సిలువలో "కృపా[10] సత్యములు కలిసికొనినవి; నీతి సమాధానములు ఒక దాని నొకటి ముద్దుపెట్టుకొనినవి" (కీర్తనలు 85:10). మానవ పాపములు మనిషిని దేవుని పట్టణము నుండి దూరం చేస్తున్నాయి అని సత్యము అంటుంది. క్రీస్తు రక్తం మానవుని పాపములను కప్పుతుందని కనికరము చెబుతుంది! పరలోకపు ఛాయలకు పోవడం పాపికి తగదని నీతి చెప్తుంటే, మనుష్యునికి సృష్టికర్తకు గల మధ్య మధ్యవర్తిగా క్రీస్తు ఉండి సమాధానపరచవలెనని సమాధానము చెప్తుంది.[11]

దేవుని కనికరమును అర్థం చేసుకొనుటకు ప్రభువైన యేసుని జీవితంలో చూపింపబడిన కనికరమును గమనించుదాము (యోహాను 14:9ను చూడు). ఆయన ఈ లోకమునకు రావడానికి కనికరమే కారణమైయుంది. కనికరమే ఆయన రోగులు, వ్యాధిగ్రస్తులు, బాధితులను పరామర్శించేలా చేసింది. కనికరం ఆయన్ను బీదలను, బాధితులను పరామర్శించేలా చేయుటకు మాత్రమే కాక, గర్వాంధులైన పరిసయ్యులు, కఠిన హృదయులైన సద్దూకయ్యులకు పరిచర్య చేసేలా చేసింది. అంతే కాదు, స్వనీతితో దేవుని నమ్మని యెరూషలేమును దర్శించేలా చేసింది. ఆయన చూపిన కనికరం మానవ శ్రమలకు అలాగే మానవ పాపమునకు విస్తరింపబడింది. ఆయన చూపిన కనికరం ఆయన్ను సిలువకు తీసుకెళ్ళింది, ఇప్పుడు పరలోకంలో దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడై, ఆయన "కనికరమును నమ్మకమునుగల ప్రధాన యాజకుడైయున్నాడు" (హెబ్రీయులకు 2:17).

**కనికరము యొక్క అవసరత**

"దేవుని కనికరములను" (రోమీయులకు 12:1), మనం ధ్యానించుచుండగా, "మీ తండ్రి కనికరమును గలవాడై యున్నట్లు మీరును కనికరము గలవారై యుండుడి" (లూకా 6:36) అని ప్రభువు మనల్ను సవాలు చేస్తున్నారు. దేవుడు కనికరం గలవాడైయున్నాడు కాబట్టి మీరును కనికరం గలవారైయుండి అన్న దానికి అర్థం ఏమిటి? మొదటిగా ఇతరుల అవసరతలను బట్టి మన *హృదయాలు* కదిలింపబడాలన్న అర్థమును ఇది యిస్తుంది. "ప్రభువా మమ్మును కనికరించు" అని ప్రజలు ప్రభువును వేడుకున్నారు (మత్తయి 9:27ను చూడు), ఆయన వారిని కనికరించాడు. ఆయన "కనికరపడినట్లు" మనం అనేక చోట్ల చూస్తున్నాం, వారి మీద "కనికరపడ్డాడు" అన్నమాట మనకు కనబడుతుంది (మత్తయి 9:36; 14:14; 20:34; మార్కు 1:41; 6:34ను చూడు). అలాగే మీరు "జాలిగల మనస్సును ధరించుకొనుడి" (కొలొస్సయులకు 3:12) అని మీరు, నేను ఈ రోజున కోరబడుతున్నాము.

Ralph Bumpus[12] యిష్టమైన కథలో ఒక కథను చూద్దాము. ఇది తన జీవితంలో ఎంతో కష్ట కాలాన్ని చవిసూస్తున్న వ్యక్తిని గురించిన కథ. అతడు బ్యాంకు నుండి కొంత రుణం పొందడానికి దరఖాస్తు పెట్టుకొన్నాడు. కాని బ్యాంకు అధికారి ఎవ్వరికి సులభంగా రుణాన్ని మంజూరు చేయడని ప్రతీతి. ఆ వ్యక్తి యొక్క విషాద కథ అంతా విన్న తరువాత, "నేను చాలా మంచి వ్యక్తిని కాబట్టి నీముందు ఒక విషయాన్ని ఉంచుతున్నాను. నాకున్న రెండు కళ్లలో ఒక కన్ను కృత్రిమ కన్ను ఇప్పుడే దాని కోసం ఎంతో డబ్బును ఖర్చు

చేశాను. అది అచ్చం నిజమైన కన్నులానే ఉంటుంది అయితే నీ ముందున్న విషయమేమంటే, నా రెండు కళ్లలో ఏది కృత్రిమ కన్నో నువ్వు ఖచ్చితంగా చెప్పగలిగితే నీకు వెంటనే రుణాన్ని మంజూరు చేస్తాను" అని అన్నాడు. ఆ వ్యక్తి బ్యాంకు అధికారి కళ్లను కాసేపు అలానే పరీక్షగా చూశాడు ఆఖరికి "నీ ఎడమ కన్ను కృత్రిమ కన్ను అని తేల్చాడు సరిగ్గానే చేస్తున్నావా? అని ఆ అధికారి అన్నాడు. సరిగ్గానే చెప్తున్నాను అని ఈ వ్యక్తి అన్నాడు. ఆ అధికారి ఆశ్చర్య పోయాడు, ... సరిగ్గానే చెప్పావు. అది కృత్తిమ కన్ను అని ఎలా కనిపెట్టావు?" అని అతడు అడిగాడు. అందుకతడు "నీ ఎడమకంటితో కొంచెం కనికరపు జాడ నాకు కనిపించింది" అని అన్నాడు.

ప్రజలు నీ కన్నులోనికి చూసినప్పుడు నిజమైన కనికరమును కనుగొంటున్నారా? ప్రభువు వలెనే మనము ఇతరుల బలహీనతలలో కనికరము గల వారిగా ఉండాలి (హెబ్రీయులకు 4:15ను చూడు). ఇతరుల అవసరతలను చూసి చలించిపోయె హృదయాలు మనకు కావాలి.

సహాయం చేసే *చేతులు* మనకు కావాలి. ఇతరులకు సహాయం చేయుటలో హృదయం చేతులు రెండు కలిసి పనిచేయనిదే అది నిజమైన కనికరం కాదు. "సరయిన వస్త్రములు అన్నపానీయములు" లేని సహోదర సహోదరులను చూచి జాలిపడినంత మాత్రాన సరిపోదు. వారికేమి అవసరమో దాన్ని ఇవ్వగలగాలి (యాకోబు 2:15, 16). ప్రభువును బట్టి చెప్పబడిన మాట నాకెంతో నచ్చుతుంది. ఆయన "*వారి మీద కనికరపడ్డాడు*" (మత్తయి 20:34; మార్కు 1:41ను చూడండి; నొక్కి చెప్పింది నాది). ప్రభువు జాలిపడగానే తనతో తానే కుదించబడ్డాడు. తరువాత ఏదో ఒకటి చేయాలని కదిలించబడ్డాడు. అప్పుడు ఆయన కనికరము వ్యక్తం చేయబడింది (మార్కు 5:19ను చూడు). నేను, నీవు కూడ "ఒకరియందొకరము ["కనికరం"; KJV] కరుణావాత్సల్యములు కనపరచుకోనుడి" (జెకర్యా 7:9).[13]

ధన్యతల సహజ అభివృద్ధి క్రమాన్ని మరోసారి చూద్దాము. తన ఆత్మీయ అవసరతను, మొదటి ధన్యత ఎరిగిన వ్యక్తి దాన్ని బట్టి దుఃఖపడతాడు (రెండవ ధన్యత). అది అతడ్ని సాత్వికునిగా విధేయునిగా చేస్తుంది (మూడవ ధన్యత). అది ఆత్మీయ పోషణను అపేక్షిస్తుంది (నాల్గవ ధన్యత). ఈ స్థితికి వచ్చిన వ్యక్తి తనలానే ఇతరులకు కూడ ఇదే ఆత్మీయ విషయమైన అవసరతలు ఉంటాయని గుర్తెరిగి, వారికి తనలానే ఆత్మీయ విషయమైన దారిద్రత ఉందని గుర్తిస్తాడు. అప్పుడు ఇతరుల పట్ల ఆ వ్యక్తి జాలితో, దయతో, కరుణతో కనికరములతో, ప్రేమతో వ్యవహరిస్తాడు.

కాబట్టి, మనమందరమూ మనల్ని మనం పరీక్షించుకోవడం ఎంత అవసరమో చూశారా! "నేను కనికరమును కలిగియున్నానా లేక నా స్వంత అవసరతలు సమస్యలమీదనే నేను దృష్టిపెడుతున్నానా?" అని మనం ప్రశ్నించుకోవాలి. "నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను." అని హోషేయ 6:6లో **ప్రభువు** చెప్తున్నారు. ఇక్కడ వాడబడిన భక్తి అనే పదము (ఇంగ్లీషు బైబిలులో కనికరమునకు బదులు భక్తి అని ఇయ్యబడింది) NASBలో *chesed*గా ఇవ్వబడింది. ఇదే LXXలో *eleos*గా (కనికరము) ఇయ్యబడింది. "నేను కనికరమునే కోరుతున్నాను బలిని కాదు" అని KJVలో ఇయ్యబడింది. యేసు హోషేయ 6:6 వాక్యా భాగాన్ని రెండుసార్లు క్రొత్త నిబంధనలో ఉపయోగించారు. ప్రతిసారీ, ఆ మాటల అర్థాన్ని గ్రహించాలని ఆయన తన శ్రోతలను కోరారు (మత్తయి 9:13; 12:7). దేవుడు

బలిని కోరుతున్నాడా?[14] అవును కానీ, కనికరము లేని బలి నిష్ప్రయోజనము. మీరు అపార్థం చేసుకొనకుండుటకు, ఈ మాటలు చెప్తున్నాను. బాప్తిస్మం పొంది ప్రభువు బల్లలో పాలుపొందడం అవసరం, ముఖ్యం కూడాను – కానీ మన హృదయములో దయ, కనికరం లేకపోతే, దేవుని చిత్తం పట్ల ఉన్న మన వైఖరి శూన్యంగా ఉంటుంది (1 కొరింథీయులకు 13:1–3ను పోల్చి చూడు).

మన వాక్య భాగంలో చెప్పబడిన మాటను గమనించండి. "*కనికరము* గలవారు ధన్యులు." "Merciful" అన్న ఇంగీషు పదమునకు *"కనికరముతో నిండియుండడం"* (full of mercy) అని అర్థం.[15] "నీవు క్రైస్తవుడివేనా" అని ఒక వృద్ధున్ని నీవు క్రైస్తవుడవా అని అడిగారట, అందుకతడు, "అక్కడక్కడా" అని చెప్పాడు. మనం కేవలం అక్కడక్కడ, అప్పుడప్పుడు మాత్రమే కనికరం కలిగియుండకూడదు. కనికరపడడం అనేది అప్పుడప్పుడు జరిగేది కాదు. ఇది సహాయ గుణం గల జీవన శైలి. మనకోసమే మనం జీవించకుండా, ఇతరుల యెడల కనికరముతో నిండియుండునట్లు దేవుడు మనకు సహాయపడును గాక.

### "... వారు కనికరము పొందుదురు."

మనకు కనికరము అవసరమా? మా అమ్మమ్మ అయితే వెంటనే కళ్లుపెద్దవి చేసి చేత్తులెత్తి "ఆ! అవసరమే" అని అరిచేది. గతాన్ని చూడడం. కనికరం లేకుండా మనమింత కాలం ఎలా గడిపాము? వర్తమానాన్ని చూడండి ఈ రోజు దేవుని దయ మనకెంతగా కావాలి! భవిష్యత్తును చూడండి. అది లేకుండా భవిష్యత్తులో మనమెలా ఉండగలం? అయితే, కనికరం కేవలం కనికరముగలవారికే వాగ్దానం చేయబడినదని గుర్తుంచుకోండి. మన వాక్యంలో "వారు" అనే పదం నొక్కిచెప్పబడింది.[17] "కనికరం గలవారు ధన్యులు, *వారు* కనికరము పొందుదురు." బూమ్‌రంగ్‌ను బయటకు విసిరివేయడం చూశాము, ఇప్పుడు అది తిరిగి మన యొద్దకే రావడం చూద్దాము.

### ఈ జీవితములో కనికరము

కనికరపడువారు ధన్యులు ఎందుకంటే, "పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము" (అపొస్తలుల కార్యములు 20:35) అని యేసు చెప్పారు. "బీదలను కటాక్షించువాడు ధన్యులు" (సామెతలు 14:21) అని జ్ఞాని వ్రాస్తున్నాడు. విలియం షేక్స్పియర్ నాటకాలలో ఒక పాత్ర ఇలా చెబుతుంది.

> "పరలోకంనుండి మృదువైన వర్షపు చినుకు పడినట్లుగా కనికరము ఉంటుంది.
> అవి పడిన చోట రెండింతలు ఆశీర్వాదించబడుతుంది: దీనిని ఇచ్చేవారిని దీనిని పుచ్చుకొనేవారిని ఇది ఆశీర్వాదిస్తుంది."[18]

కనికరపడే వారు ధన్యులు ఎందుకంటే తమ చుట్టునున్న వారందరి కనికరమును వీరు పొందుతారు. ఇది సాధారణ సత్యము, కాని సంపూర్ణమైనది కాదు – అయితే, నిజానికి మనం ఇతరులను ఎలా చూస్తామో వారు మనలను అలాగే చూస్తారు.[19] మీరు ఇతరులను చూసి నవ్వితే, వారు నవ్వుతారు. మీరు వారితో "హలో" అంటే, వారు హలో అంటారు. ఎదుటివారు అనారోగ్యంలోనున్నప్పుడు మీరు వారికి సహాయం చేస్తే వారు మీకు అనారోగ్యంగానున్నపుడు సహాయపడతారు. ఈ వాక్యాము యొక్క ప్రతికూల కోణమును

పేతురు ఆవిష్కరిస్తున్నాడు: "మీరు మంచి విషయంలో ఆసక్తి గలవారైతే మీకు హాని చేయువాడెవడు?" (1 పేతురు 3:13; సామెతలు 16:7ను చూడు). దీనినే మనం బంగారు ఆజ్ఞలో చూశాము (మత్తయి 7:12). మీరు ఇతరులకు ఏమి చేస్తారో, వారును మీకు అదే చేస్తారు.

మరి ప్రాముఖ్యముగా, కనికరపడువారు ధన్యులు. ఎందుకంటే దేవుడు వారియందు కనికరపడతాడు. మనం బీదల యెడల కనికరము చూపిస్తే, ఆయన విమోచిస్తాడని చెప్పాడు. "బీదలను కటాక్షించువాడు ధన్యుడు. ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును" (కీర్తనలు 41:1). ఇతరులను క్షమించుటయందు మనం కనికరపడితే, ఆయన మనలను క్షమిస్తాడని చెప్తున్నాడు. "మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును" (మత్తయి 6:14).

అలా అని దేవుడు మన నుండి కేవలం కనికరము క్షమా గుణాన్ని కోరుకోవడం లేదు. "దేవుని నోటనుండి వచ్చు *ప్రతిమాట* వలన" మనం జీవించాలి (మత్తయి 4:4; నొక్కి చెప్పింది నాది). అంటే, అన్ని విషయాలోను సమతుల్యతను కలిగియున్న కనికరము గల వ్యక్తి ధన్యుడు అని అర్థము. "దయగలవాడు తనకే మేలు చేసుకొనును" (సామెతలు 11:17).

### రాబోయే జీవితంలో కనికరము

మనకిప్పుడు కనికరము అవసరమే గాని, మనం తీర్పు దినమున దేవుని సింహాసనం యొద్దకు వచ్చినప్పుడు ఇది మనకు మరింత అవసరం. ఆయన ఆ దినమున మనమీద చూపించే కనికరం మనమిప్పుడు ఎంత కనికరము చూపుతున్నాం అన్న విషయంపై ఆధారపడి యుంటుంది. పౌలు ఇలా వ్రాస్తున్నాడు,

> ప్రభువు ఒనేసిఫోరు ఇంటివారియందు కనికరము చూపునుగాక. అతడు రోమాకు వచ్చినప్పుడు నా సంకెళ్ళనుగూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి, కనుగొని, అనేక పర్యాయములు నన్ను ఆదరించెను. మరియు అతడు ఎఫెసులో ఎంతగా ఉపచారము చేసెనో అది నీవు బాగుగా ఎరుగుదువు. ఆ దినమునందు అతడు ప్రభువు వలన కనికరము పొందునట్లు ప్రభువు అనుగ్రహించును గాక (2 తిమోతి 1:16-18).

మనమీ లోకములోనున్నప్పుడు కనికరము పడకపోతే ఏమవుతుంది? మనమిక కనికరము చూపబడుదుము. మత్తయి 18:23-35లో ప్రభువు దయలేని పరిచారకుని ఉపమానం చెప్పారు. తన కోట్లాది రుణాలు ఆ దయగల యజమాని కొట్టి వేశాడు,[20] కాని మనకు అచ్చియున్న తోటి దాసుని స్వల్ప అప్పుని ఇతడు కొట్టివేయలేక పోయాడు. అప్పుడా యజమానుని "నేను కరుణించిన ప్రకారము నీవును నీ తోటి దాసుని కరుణింపవలసియుండెను గదా?" అని అన్నాడు (33 వచనం) అందుచేత, "వాని యజమాని కోపబడి, తనకు అచ్చియున్న దంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వానిని అప్పగించెను" (34 వచనం). ప్రభువు ఈ మాటలతో ఉపమానాన్ని ముగిస్తున్నారు, "మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీ యెడల చేయుననెను" (35 వచనం).

యాకోబు 2:13లో భయానక మాటలు కనబడుతున్నాయి: "కనికరము చూపనివాడు కనికరము లేని తీర్పును పొందును." మనమందరము పాపులము కాబట్టి పాపమునకు జీతం మరణం కాబట్టి (రోమీయులకు 3:23 చూడు; 6:23) - కనికరములేని తీర్పుపొందుదుము.

అదే ఆత్మీయ మరణం మరియు నిత్య మరణం (ప్రకటన 21:8). కాబట్టి దయలేని, కనికరములేని తీర్పును పొందటమంటే మరింత ఏ నిరీక్షణ లేకపోవడమే. తీర్పు దినమున నేను కనికరమును పొందాలనుకుంటున్నాను. మరి మీరు? అయితే ఇప్పుడే మనం కనికరం గలవారమైయుందాము.

## ముగింపు

శాస్త్రులు, పరసయ్యులను యేసు, "అయ్యో" అని ఖండిస్తున్నప్పుడు వారు "ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయాలను, అనగా న్యాయమును, *కనికరమును* విశ్వాసమును విడిచిపెట్టితిరి" (మత్తయి 23:23; నొక్కి చెప్పింది నాది) అని వాదిస్తున్నారు. కనికరమును నిర్లక్ష్యం చేయకుండునట్లు దేవుడు మనకు తగు సహాయం చేయును గాక. ప్రభువు ఎక్కడకు వెళ్లినా గాని "కనికరించు" అని ప్రజలు వేడుకున్నారు (మత్తయి 9:27; 15:22; 17:15; 20:30, 31ను చూడు). ఈ రోజుకూడ "కనికరించండి!" అని లోకం వేడుకుంటుంది. ప్రభువు శిష్యులముగా, ఈ వేదనకు సమాధానమివ్వవలసింది మనమే. ప్రభువునకు వలె మనము కూడ ఆత్మీయంగా శారీరకంగా బాధపడుతున్న వారి యెడల కనికరం కలిగియుందుము. గుర్తించుకోండి: "కనికరము గలవారు ధన్యులు వారు కనికరము పొందుదురు."

ఇతరులను గురించిన కనికరము మీ హృదయములో ఉందో లేదో ఒక్కసారి పరిక్షీంచుకోండి. అలాగే మీ స్వంత ఆత్మీయ అవసరతలను గురించి మీరు పట్టించుకుంటున్నారా లేదా అని కూడ ఒక్కసారి పరిక్షీంచుకోమని మిమ్ములను కోరుతున్నాను. మీరు దేవునితో సత్సంబంధం కలిగియుంటేనే మీరు ఇతరులకు సహాయం చేయగలరు. దేవుని దయ కనికరమునకు మిమ్ములను మీరు అప్పగించుకున్నారా? మీరు క్రీస్తును దేవుని కుమారునిగా అంగీకరించి, మీ విశ్వాసాన్ని విధేయతగా ఒప్పుకున్నారా (యోహాను 8:24; 14:15)? మీ విశ్వాసాన్ని ఒప్పుకొని మీరు బాప్తిస్మం పొందగోరుతున్నారా? (అపొస్తలుల కార్యములు 8:36–38; KJV.) దేవుని అనుసరించుటకు మీ జీవితాన్ని పునః సమర్పించుకోవాలనుకుంటున్నారా? (యాకోబు 5:19, 20ను చూడు.) "మీ దేవుడైన యెహోవా కరుణాకటాక్షములు గలవాడు గనుక మీరు ఆయనవైపు తిరిగిన యెడల ఆయన మీ యందు ప్రసన్నుడగును" (2 దినవృత్తాంతములు 30:9; KJV) అని ఎంతోకాలం క్రితమే వ్రాయబడింది. మీకు ఈ అవసరత ఉన్నట్టయితే నేడు మీరాయన యొద్దకు తిరిగిరండి.

---

సూచనలు

[1]Hugo McCord, "A Boomerang," *Happiness Guaranted* (Murfreesboro, Tenn.: Dehoff Publication, 1956), 37నుండి ఈ పాఠం యొక్క శీర్షిక తీసుకోబడింది. [2]"Aborigines" అను పదమునకు "ఆ ప్రాంతపు ఆదిమ నివాసులు" అని అర్థం (*The American Heritage Dictionary*, 4th ed. [2001], s.v. "aborigine"). In Australia it refers to the people who lived on that continent before the arrival of European settlers. [3]ఇదే గాకుండా, వేట నిమిత్తం ఉపయోగించే మరో బూమ్‌రంగ్ ఉంది. ఇది దీనికంటే పెద్దగా, బరువుగా ఉంటుంది. వివరించడం ఇక్కడ అనవసరం అయినా, అనేక మంది బూమ్‌రంగ్ అంటే తిరిగి వచ్చేదిగానే భావిస్తారు. [4]దీనికి ఉదహరణ న్యాయాధిపతులు 1:7లో కనబడుతుంది. మరో ఉదాహరణ మహా బబులోను గురించి ప్రకటన 18:6, 7లో కనబడుతుంది. [5]D. Martyn Lloyd-Jones, *Studies in the Sermon on the Mount*, vol. 1 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 107. [6]*The American Heritage Dictionary*, 4th ed. (2001), s.v. "mercy."

[7]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament,* trans. and rev. Joseph H. Thayer (Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1977), 203. [8]ఉదాహరణకు, తప్పిపోయిన కుమారుని ఉపమానంలో కుమారుడు తిరిగి వచ్చిన తరువాత ఆ బిడ్డ పట్ల కనికరమును చూపించాడు. [9]"కనికరములు" అనేది *eleos* యొక్క బహువచన రూపం. *Oiktirmos* అనే గ్రీకు పదం "ఇతరుల అవ్వస్థతలో జాలి కనికరమును చూపించడం" అన్న అర్థాన్నిస్తుంది (W. E. Vine, Merrill F. Unger, and Willam White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testment Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 404). [10]ఈ వ్యాఖ్యా KJVనుండి తీసుకోబడింది. NASBలో "కనికరమునకు" బదులు "ప్రేమ దయ" అని ఇయ్యబడింది. దీనికి గల హెబ్రీ పదం [*hesed* or *chesed* ] పాత నిబంధన గ్రీకు తర్జుమా అయిన LXXలో కనికరముగా అనుమతించబడింది. (Ibid., 142.)

[11]McCord, 38. [12]కొన్ని సంవత్సరాల క్రితం, ఎన్నో బైబిలు కలాశాలలో Bumpus వక్తగా పని చేశారు. ఆయన ఎన్నో మారులు ఈ కథను చెప్పుండగా నేను విన్నాను. [13]క్షమించవలసిన అవసరత దయగా నుండవలసిన అవసరత, ఇతరులకు సహాయం చేయవల్సిన అవసరతవంటి అవసరతలు మీ శ్రోతలలో ఉన్నట్టయితే వాటిని బట్టి ఈ అన్వయింపును ఇక్కడివ్వడం ముదావహం. ఈ వాదాన్ని తరగతిలో బోధిస్తుంటే, కనికరపడవలసిన సందర్భాలను ఉదహరించమని మీ విద్యార్థులను అడగండి. [14]పాతనిబంధనలో జంతుబలి అవసరమైయుంది. కానీ క్రొత్తనిబంధనలో మన జీవితములే బలి అర్పణములు (రోమా 12:1, 2ను చూడు). [15]కనికరముతో నిండియుండుటకు (merciful) గ్రీకు పదం *eleemon,* యిది *eleos* యొక్క విశేషణ పదం. ఇది "కనికరముతో ఉత్సాహముగా" ఉండడంను సూచిస్తుంది (Vine, 404). [16]Don Humphrey, *The Beatitudes* (Burlington, Mass.: Eternity Press, 1969), 44. [17]"వారు" అన్న గ్రీకు పదానికి ముందున్న క్రియలోనున్న "వారు" అన్న పదం గ్రీకులో కలిపి "వారు" అన్న పదం నొక్కి చెప్పబడింది. [18]William Shakespeare, *The Merchant of Venice* 4.1.184. [19]ఇటీవల దీనిని నేను ఒక తరగతిలో బోధిస్తుండగా కనికరపడు వారికి తిరిగి కనికరం పొందడం గురించిన ఉదాహరణలను అడుగగా, తరగతిలోని వారు ఉదాహరణల కోసం ఎంతో ఆలోచించారు. మనం ఒకరిని చూచి నవ్వినప్పుడు వారు తిరిగి మనల్ను చూచి నవ్వుతారు. మనం దీని గురించి కొంచెమే ఆలేచిస్తాం. దీన్ని మనం ఆశిస్తాం. అయితే మనం నవ్వినప్పుడు ఎదుటి వారు నవ్వకపోతే అది మనకు గుర్తిండిపోతుంది. లేదా మనం ఎవరికైనా మంచి చేసినప్పుడు, వారు తిరిగి దానికి స్పందిచకపోతే అది మనకు గుర్తుండి పోతుంది. మరో మాటలో చెప్పాలంటే, మనం ఆజ్ఞనను కాక వద్దన్నదానినే గుర్తుంచుకుంటాం. [20]దాసుని అప్పును ఈ రోజుల్లోన్ని రూపాయలతో లెక్కించడం కష్టం కాని ఇది తీర్చలేనంత రుణం. యజమానుని దయాదాక్షణ్యల పైనే ఆ దాసుడు ఆధారపడ్డాడు.